నిజమైన ఆదరణను నేను ఎలా కనుక్కొనగలను?

How Do I Find Real Comfort?

మనందరికి ఆదరణఅవసరము. మనము జీవించుచున్నప్పుడు మరియు మరణించినప్పుడు మనకు ఆదరణఅవసరము. ఈ ఆదరణఏమిటి? ప్రియమైన స్నేహితుడా, ఇది తన ప్రజల పాపముల కొరకు మూల్యం చెల్లించి, వారిని అపవాది శక్తి నుండి విడిపించి, వారికి రక్షణనిశ్చయతనిచ్చి, తన కోసం ఇష్టపూర్వకంగా జీవించేలా చేసి మరియు అంతం వరకు కాపాడే యేసుకు చెందినది. అది ఆదరణ, నిజమైన ఆదరణజీవితంలోను మరియు మరణంలోను!

నీవు ఆ ఆదరణను ఎలా కనుక్కొనగలవు? నీవు ఆ ఆదరణను పొందుకొనుటకు ఎన్ని విషయాలను నేర్చుకోవాల్సి యున్నది? జవాబు ఆలా సులభం: మూడు విషయాలు. అన్నిటికంటే ముందు నీవ పాపములు మరియు దురవస్థలు ఎంత గొప్పవిగా ఉన్నవి రెండవ స్థానంలో నీ పాపములు మరియు దురవస్థలనుండి ఏవిధంగా రక్షించబడగలవు. మరియు మూడవదిగా ఈ రక్షణను బట్టి దేవునికి ఏ విధంగా కృతజ్ఞతను తెలుపగలవు. ఇప్పుడు ఈ జీవితములో, సదాకాలము పాటు ఆదరణను కనుక్కోవడానికి అదే మార్గము!

మూడు విషయాలు అధికమేమి కాదు. అవి వంద విషయాలు కావు లేక పది లేక ఐదు విషయాలు కూడ కావు. రక్షణకొరకు మూడు విషయాలను మాత్రమే తెలుసుకొనవలెను. రక్షించబడటానికి విధ్యావంతునివి కానక్కరలేదు. ఆ ఏకైక ఆదరణను పొందుకోవడానికి తెలివైన పండితునివి కానక్కర లేదు. ఈ మూడు విషయాలను చిన్న పిల్లవాడు కూడ నేర్చుకోగలడు: అపరాధము, కృప, కృతజ్ఞత.

అయితే ఈ మూడు విషయాలను బాగా తెలుసుకొనవలెను. మీరు వాటిని పరిశుద్ధాత్మ శక్తితో నేర్చుకొనవలెను. అపరాధము, కృప మరియు కృతజ్ఞత - ఈ మూడు విషయాలు మాత్రమే. కాని ఈ విషయాలు అత్యంత ప్రాముఖ్యమైనవి. అవి ప్రధాన విషయాలు. ఇంకో మాటలో చెప్పాలంటే అవి హృదయానికి సంబంధించిన విషయాలు. శరీరానికి హృదయం ఎంత ప్రాముఖ్యమో మనకు తెలుసు. మీకు హస్తం లేకపోయినా ఇంకా బ్రతుకగలరు. మీకు కాళ్ళు లేకున్నా బ్రతుకగలరు. అది సులువుగా ఉండదు. అయినా అది సాధ్యమే. అయితే హృదయం లేకుంటే బ్రతుకలేము. ఒకవేళ మన హృదయం కొట్టుకోవడం ఆగిపోతే బ్రతుకడం ఆపేస్తాము. మనకు హృదయం అవసరమై యున్నది. అలాగే ఈ మూడు విషయాలను గురించి ఉంది. అవి హృదయానికి

సంబంధించిన విషయాలు. వాటిని మన జ్ఞానంతో మాత్రమే కాకుండా మన హృదయంతో తెలుసు కోవలెను. వాటిని అంతర్గతంగా, ఆత్మీయంగా, అనుభ వపూర్వకంగా నేర్చుకోవడానికి మనకు పరిశుద్ధాత్ముడు అవసరమై యున్నాడు.

ఈ విషయాలను మనము దేవుని వాక్యంలో కనుక్కొన గలమా? అవును, మనము కనుక్కొన గలము. దీనికి 130వ కీర్తన స్పష్టమైన ఉదాహరణ మాత్రమే కాకుండా మనం ఇదే విషయాన్ని గురించి బైబిలులోని అనేక ఇతర భాగములలో చదువగలము. ఉదాహరణకు "ఆపత్కాలమున నీవు నన్ను గూర్చి మొఱ్ఱపెట్టుము. నేను నిన్ను విడిపించెదను. నీవు నన్ను మహిమపరచెదవు" అని 50వ కీర్తన (15వ వచనంలో) చదువుచున్నాము.

రోమీయులకు పౌలు వ్రాసిన పత్రిక మరొక ఉదాహరణయై యున్నది. ఆ పత్రికలో పౌలు మొట్టమొదట మానవుని దుస్థితిని గురించి చెబుతాడు. మొదటి మూడు అధ్యాయాలలో అత్యంత నల్లని రంగులతో పడిపోయిన మానవుని పాప స్థితిని గీచాడు. "నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు. గ్రహించువాడెవడును లేడు. దేవుని వెదకువాడెవడును లేడు. అందరును త్రోవ తప్పి యేకముగా పనికిమాలినవారైరి. మేలు చేయువాడు లేడు, ఒక్కడైనను లేడు" (రోమా 3:11-12). మానవుని పక్షముగా ఉన్న సకల నిరీక్షణలను అపోస్తలుడు కొట్టివేసిన తరువాతనే దేవుడు తన కుమారుడైన యేసు క్రీస్తునందు సమకూర్చిన మహిమ విడుదలను ముందుకు తెచ్చాడు.

ఇది పౌలు పత్రికలో రెండవ విషయము. మూడవ అధ్యాయము ముగింపులో విడుదల విషయము ఆరంభమై నాలుగు, ఐదు అధ్యాయాలలో కొనసా గుతుంది: "ఏ బేధమును లేదు అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు. కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే క్రీస్తు యేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు." (రోమా 3:23-24). ఇది ఉచితమై,

సార్వభౌమాధికార సందేశము. 6వ అధ్యాయములో అపోస్తలుడు అన్వయించాడు: "అలాగైన ఏమందుము? కృప విస్తరింపవలెనని పాపమందు నిలిచియుందుమా? అట్లనరాదు. పాపము విషయమై చనిపోయిన మనము ఇక మీదట ఏలాగు దానిలో జీవించుదుము?" (రోమా 6:1-2).

గనుక పౌలు మూడవ విషయానికొస్తున్నాడు: కృతజ్ఞతగల జీవితము. భక్తిని అభ్యాసము చేయమని తన పాఠకులను పిలిచినప్పుడు అతడు ఈ విషయాన్ని మరి ప్రత్యేకముగా 12వ అధ్యాయములో నొక్కి వక్కానించాడు: "కాబట్టి సహోదరులారా, పరిశుద్ధ మును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలు కొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది. మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరముపొందుడి" (రోమా 12:1-2).

ఆ విధముగా మనకు అవసరమైన మూడు విషయాలను రోమా పత్రికంతయు బయలుపరచడం ఆసక్తిదాయకం. అపోస్తలుల రోదనను ఎక్కడ వింటాము. అవి రోమా 7వ అధ్యాయములో సారాంశముగా పేర్కొనగా "అయ్యో, నేనెంత దౌర్భాగ్యుడను? ఇట్టి మరణమునకు లోనగు శరీరము నుండి నన్నెవడు విడిపించును? మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాను" (రోమా 7:24-25).

ఇది కూడ మీ హృదయానికి సంబంధించిన భాషయేనా? అప్పుడు మీరు ధన్యులు! నిజానికి, మీరు ఆదరణలేకుండా జీవించరు లేక ఆదరణలేకుండా చనిపోరు!

"Unto the end of the world..."

TTC 21